# సూర్యభగవానుని శిక్ష

ఇందిర రమణ

జమదగ్ని మహాముని ఒకనాడు సతీసమేతుడై విశాల ప్రదేశంలో విలాసార్థమై బాణాలు సంధించసాగాడు. జమదగ్ని ధర్మపత్ని రేణుకాదేవి అమ్ములపొది చేతపట్టుకొని మునీశ్వరుడు సంధించి వదలగా దూరప్రాంతాల్లో పడిన శరములను తీసుకొచ్చి భర్తకి ఇస్తోంది.

జమదగ్ని మహాముని శరములను అంతకంతకు దూరానికి ప్రయోగించసాగాడు. రేణుకాదేవి అమితోత్సాహముతో బాణాలు పడిన ప్రదేశానికి వెళ్లి వాటిని తెచ్చి భర్తకివ్వసాగింది. ఇలా వారు ఎంత సేపు వినోదంగా కాలక్షేపం చేసారో వారికే తెలియదు. కాలగమనాన్నే మరచిపోయారు. అప్పటికి మిట్టమధ్యాహ్న సమయమై సూర్యభగవానుడు ఆకాశ మధ్య భాగానికి చేరుకున్నాడు. చండప్రచండుడై నిప్పులు చెరగసాగాడు.

ఎండ వేడిమి కారణంగా రేణుకాదేవి జమదగ్ని ప్రయోగించిన బాణాలను తొందరగా తీసుకురాలేక పోయింది. పునరాగమనం ఆలస్యమైంది. ఆ ఎండకు ఆమె ముఖం వడిలిపోయింది. ఆమె అలసి[illegible]యింది. అది గమనించిన మహర్షి 'సుందరీ! నీ రాక ఎందుకింత ఆలస్యమైనది'' అని ప్రశ్నించాడు.

'ఎండ వేడిమివల్ల కాళ్ళు కాలుతున్నాయి. ఆ వేడికి తట్టుకోలేక వృక్షచ్ఛాయలో విశ్రాంతి తీసుకొన్నాను. నా రాక ఆలస్యం కావటానికి అదే కారణం అని చెప్పింది. స్వేద ధారలతో నిండిన భార్య ముఖాన్ని చూసాడు జమదగ్ని దానికి కారకుడైన సూర్యభగవానుని చూసి భగ్గున మండిపడ్డాడు.

దురాత్ముడైన సూర్యభగవానుడు నీకు ఇంత శ్రమ కల్గిస్తాడా దానికి తగ్గ ఫలితము అతడు ఇపుడే అనుభవించేలా చేస్తాను. అస్త్ర శస్త్రాగ్ని జ్వాలతో ఇపుడే సూర్యుడిని భస్మ రాశిగా మార్చేస్తాను.


ఆకాశంలో ప్రకాశిస్తున్న సూర్యుడు ముని మాటలు విన్నాడు. విని ఆందోళన చెందాడు. విప్రుని వేషం ధరించి వెంటనే జమదగ్ని వద్దకు వచ్చాడు.

అతి వినయంతో జమదగ్నిని సమీపించి—''ఓ తపోరాశీ నీకు ఇంత దురాగ్రహమేలా?'' అని ప్రశ్నించాడు.

అతడి మాటలకు జమదగ్ని కనులెర్ర చేసాడు. పండ్లు పట పట కొరికాడు. 'నన్ను ప్రశ్నించుటకు నీవెవరవు నా బాణాగ్ని జ్వాలలతో సూర్యుణ్ణే క్షణాల్లో భస్మీపటలం చేస్తాను' అన్నాడు.

ఆ విప్రుడు ఏ మాత్రం చలించలేదు. 'మునీంద్రా నీవు తపస్సంపన్నుడవు. నీకింత కోపం తగునా. సూర్యుడు తన వేడి కిరణాలతో జలాన్ని ఆకర్షించి తిరిగి వర్ష రూపంలో భూలోక వాసులకు ఇస్తున్నాడు. దీనివల్ల భూమి సస్యశ్యామలం అవుతోంది. ఓషదువులు వృద్ధిచెందుతున్నాయి. సూర్యుడ్ని దగ్ధం చేసిన ఎడల భూలోక వాసులకు అన్ని విధాల లోటు కలుగుతుంది'' అన్నాడు.

విప్రుని మాటలకు జమదగ్ని మహాముని





## గ్లోరియా ఆగమనం

కళ్యాణ్ జీ - ఆనంద్‌జీల 'ఓయే - ఓయే' పాటకు స్ఫూర్తినిచ్చిన 'రిథిమ్ ఈజ్ గోన్నా గెట్ యు' గాయని గ్లోరియా ఇస్తెఫెన్, త్వరలో రానుంది. న్యూఢిల్లీ - బొంబాయిల్లో ఆమె కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.

కొంచెమైనా శాంతించలేదు. దానితో విప్రుని రూపంలో ఉన్న సూర్యుడు ఆరాటపడి - "మహర్షీ! మీ ముందున్న ఈ విప్రుడే ఆ సూర్యుడు. నా వల్ల నీకు కష్టం కలిగిన ఎడల కరుణించి నన్ను మన్నించండి. మీరు కరుణామయులని సమస్త లోకాలు కొనియాడుతున్నాయి. నన్ను కరుణించి కాపాడండి" అన్నాడు.

విప్రుని రూపంలో వున్న సూర్యుని మాటలకు మహర్షి శాంతించాడు. అంతట సూర్యుడు పాదుకలు, గొడుగు సృష్టించి జమదగ్ని దంపతుల ముందుంచాడు.

'మునీశ్వరా లోకంలో ఇట్టివి మును పెన్నడు లేవు. అందువల్లనే నా వల్ల నీ సతీమణికి ఇంతటి శ్రమ కలిగినది. నేటి నుండి నా వేడిని తీక్షణతను తట్టుకోలేని వారంతా వీటి ద్వారా తమ శ్రమ, కష్టములను పోగొట్టుకొందురు. వీటి సహాయంతో నీ సతీమణి విరామము లేకుండా ఎండలో కూడా విహరించవచ్చు. ఇట్టివి యోగ్యుడైన విప్రునికి దానమిచ్చిన ఎడల ఇహపరలోక సుఖములను పొందగలరు' అన్నాడు.

# జగమంతా వింతలమయం


—శర్మాజీ

## "వాయుదేవుడా వర్థిల్లు"

ఆత్మహత్య వెనుక 'ఆవేశం' ఎక్కువగా వుంటుందని మేధావులు చెప్తుంటారు. ఆ ఆవేశం వచ్చిన కొన్ని క్షణాల నుంచి తప్పించుకోగలిగితే, మళ్ళీ ఆత్మహత్య జోలికి పోరట. అది జరగాలంటే ఏదో ఒక ఊహించని సంఘటన జరగాలి. "ఎల్విటా ఆడమ్స్" విషయంలో అదే జరిగింది. సదరు మేడమ్ 'ఆడమ్స్' గారు ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని సరాసరి "ఎంపైర్ స్టేట్ బిల్డింగ్"లోని 86వ అంతస్తు మీదకు వెళ్ళి ఆఖరిసారి దేవుణ్ణి తలచుకొని క్రిందకు దూకేసిందట. ఆమె తలచుకొన్న దేవుడు ఆమె ప్రార్థన విన్నాడో లేదో కానీ, గాలిదేవుడు మాత్రం ఆమె మీద జాలిపడ్డాడు. 'సడన్'గా ఒక సుడిగాలి విసురుగా వచ్చి క్రిందపడుతున్న ఆమెను 85వ అంతస్తు కిటికీలోంచి లోపలికి విసిరికొట్టి కాపాడి రక్షించింది. అప్పటి నుంచి "వాయుదేవుడా వర్థిల్లు" అంటూ ఆమె బ్రతికేస్తోందట!

## 'హై'రేట్లలో బూట్లు

బూటూ, సూటూ మనిషిని 'హైలెవెల్'కి తీసుకుపోతాయి. అందుకే వాటి కోసం ఎంత డబ్బైనా ఖర్చుపెట్టడానికి సిద్ధపడుతుంటారు. ఆ బూట్ల విషయంలో కొత్త 'స్టైల్'లో కొత్త లక్షలు సంపాదిస్తున్నారు ఇద్దరు మిత్రులు.



మసాచుసెట్స్‌లో నివసిస్తున్న 'గ్రేస్, ఆంథోని'లు వింత వింత మోడల్స్‌లో వందల రకాల బూట్లను తయారు చేస్తున్నారు. వారు తయారు చేసిన ఒక్కొక్క జత 1500 నుంచి 3000 రూపాయల దాకా డిమాండ్ పలుకుతాయట. వారు సంవత్సరానికి మూడు వందల జతలు పైగా అమ్ముతున్నారట.

## కోట్లు ఖరీదు చేసిన కథ

సినిమాలపైనా, నాటకాలపైనా, నవలల పైనా "హక్కులు మాకే చెందియున్నవి. అనుమతి లేకుండా కాపీ చేసినవారు శిక్షార్హులు" అని ప్రకటించినా, కొంతమంది కాపీ చెయ్యటం తమ 'జన్మహక్కు'గా భావిస్తుంటారు. కాని కొంతమంది పద్ధతిగా వాటికి ఖరీదు కట్టి హక్కులు కొనుక్కొంటారు. ప్రముఖ సినిమా సంస్థ 'కొలంబియా సంస్థ' గురించి చాలా మందికి తెలుసు. ఆ సంస్థ ఒక నాటకం పై హక్కులను 15 కోట్ల 20 లక్షల రూపాయలకు కొన్నదట. ఆ నాటకం పేరు బ్రాడ్వే మ్యూజికల్ 'ఆనీ'. దాని రచయిత 'చార్లెస్ స్ట్రౌస్'

## గుండె ఒక్కటే, శరీరాలు రెండు

"మనసు ఒక్కటే మనుషులు వేర్వే, గొంతు ఒక్కటే [illegible] వేర్వే" అని విని 'నిజమే' అని సంతోషిస్తాం. కానీ, ఒక్క గుండెతో ఇద్దరు పిల్లలున్నారని తెలిస్తే ఆశ్చర్యం కలుగుతుంది కదా! ఆస్ట్రేలియాలోని 'జస్టిన్, ఏరన్' అనబడు ఒకే గుండెను ఆధారం చేసుకొని కవలలు పుట్టారు. వారిద్దరినీ విడదీయాలని డాక్టర్లు నానా ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. వారిద్దరినీ సంరక్షించమని ఎంతోమంది ఉత్తరాలు రాసి, 10,000 డాలర్లకు పైగా విరాళాలు పంపారు. ఆ పిల్లలిద్దరి పేర్లు "జాక్, వరేనా". వారిద్దరూ నెలరోజుల కంటే బ్రతకరని డాక్టర్లు చెప్పినా, ఆ వైద్య వాక్కును వమ్ము చేస్తూ, హాయిగా బ్రతికేస్తూ, ముద్దు ముద్దు మాటలతో ముచ్చట చేస్తూ, అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు ఆ "ఒంటి గుండె సోదరులు."